GHMC
hmda Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శుక్రవారం 13 -06-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్




# జ్యోతి హాస్పిటల్ వద్ద ఆందోళన..ఫర్నిచర్ ధ్వంసం

- నిర్లక్ష్యం వల్లే మా తల్లి చనిపోయింది".. మృతురాలి కుమారుడు
- ఆసుపత్రి ఫర్నిచర్ ధ్వంసం.. పోలీసుల జోక్యం
- "గుండెపోటుతో మృతి, వైద్యులకు సంబంధం లేదు"..హాస్పిటల్ ఎండీ వివరణ
- మూడు రోజులుగా చికిత్స పొందుతున్న జానకమ్మ కన్నుమూత
- పరిస్థితిని సమీక్షించిన పోలీసులు ..ఘటనపై విచారణ ప్రారంభం

**మిర్యాలగూడ, జూన్ 12 (క్రైమ్ మిర్రర్):** నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని జ్యోతి హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న ఓ మహిళ మృతి చెందిన ఘటన ఉద్రిక్తతకు దారి తీసింది. వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే తమ తల్లి మృతి చెందినట్టు ఆరోపిస్తూ మృతురాలి

2లో

# 90 ఏళ్ల వృద్ధురాలిపై అత్యాచారం..

## యాచారంలో దారుణం

యాచారం, జూన్12: హైదరాబాద్ శివారు యాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం జరిగింది. బుధవారం అర్ధరాత్రి 90 ఏళ్ల వృద్ధురాలిపై దుండగులు అత్యాచారానికి పాల్పడ్డారు.సీఐ నందీశ్వర్ రెడ్డి కథనం ప్రకారం.. యాచారం మండల పరిధిలోని మంతన్ గౌరెల్లి గ్రామంలో 90 ఏళ్ల ఓ వృద్ధురాలు బుధవారం అర్ధరాత్రి తన ఇంటిలో నిద్రిస్తున్న సమయంలో కొంతమంది దుండగులు ఇంట్లోకి ప్రవేశించారు. మద్యం మత్తులో ఆమెపై దాడికి ఒడిగట్టారు. ఈ క్రమంలో ఆమె ప్రతిఘటించడంతో వారు అక్కడి నుంచి పరారయ్యారు. గురువారం తెల్లవారుజామున చుట్టుపక్కల వారు ఈ విషయాన్ని గమనించి పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని ఆరా తీశారు. అనంతరం వృద్ధురాలిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. వృద్ధురాలిపై అత్యాచారానికి ఒడిగట్టిన నిందితులను పట్టుకునేందుకు పోలీసులు బృందాలుగా ఏర్పడి గాలింపు చర్యలు చేపట్టారు. కాగా, వృద్ధురాలిపై అత్యాచారానికి పాల్పడిన దుండగులను పట్టుకుని కఠినంగా శిక్షించాలని పోలీసులను గ్రామస్తులు కోరారు.



# అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు ఎగ్ బిర్యానీ

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి :** వేసవి సెలవుల తర్వాత అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు గురువారం ప్రారంభం అయ్యాయి. ఈ మేరకు అంగన్వాడీ కేంద్రాల వద్ద, ప్రభుత్వ పాఠశాలల వద్ద అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు స్వాగతం పలికారు. పట్టణంలోని సుభాష్ నగర్ అంగన్వాడీ కేంద్రంలో మొదటి రోజు చిన్నారులకు ఎగ్ బిర్యానీ వడ్డించారు. విద్యార్థుల తల్లిదండ్రులు మెనూలో ఎగ్ బిర్యానీ పెట్టడంతో సంతోషం వ్యక్తం చేశారు. అంగన్వాడీ టీచర్ అలివేలు, సుజనమ్మ స్వయంగా చిన్నారులకు వడ్డించారు. ఇందులో భాగంగా మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క ఆదేశాల మేరకు ప్రారంభ దినం సందర్భంగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం చిన్నారులకు ఎగ్ బిర్యానీ లంచ్ లో వడ్డించారు. ఇకనుంచి వారంలో రెండు మూడు సార్లు అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు ఎగ్ బిర్యానీ అందించనున్నట్లు అంగన్వాడీ టీచర్ అలివేల చెప్పారు.

# జ్యోతి హాస్పిటల్ వద్ద ఆందోళన..ఫర్నిచర్ ధ్వంసం

కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. ఉట్లపల్లి గ్రామానికి చెందిన చెవులపాటి జానకమ్మ (65) మూడు రోజుల క్రితం గుండెనొప్పి కారణంగా జ్యోతి హాస్పిటల్‌లో చేరారు. గురువారం సాయంత్రం ఆమె మృతి చెందగా, కుటుంబ సభ్యులు ఆసుపత్రి ఎదుట ఆందోళన నిర్వహించారు. ఆందోళనకారులు ఆసుపత్రిలోని కొంత ఫర్నిచర్‌ను ధ్వంసం చేసినట్లు తెలుస్తోంది."గంట ముందు వరకు ఆరోగ్యంగా ఉన్న మా తల్లిని ల్యాబ్‌కి తీసుకెళ్తూ మాకు సమాచారం ఇవ్వలేదు. నిర్లక్ష్యంగా వ్యవహరించి సరైన చికిత్స ఇవ్వకుండానే మా తల్లి మృతికి కారణమయ్యారు," అని మృతురాలి కుమారుడు రమేష్ ఆరోపించారు.అలాగే, ఆమె మరణించిన తర్వాత కూడా ఆసుపత్రి వైద్యులు ఆలస్యం చేశారని, సమయానికి సమాచారం అందించలేదని మండిపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు హాస్పిటల్‌కు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు.ఈ నేపథ్యంలో జ్యోతి హాస్పిటల్ ఎండీ డాక్టర్ మువ్వా రామారావు స్పందిస్తూ, "జానకమ్మకి ఎంజియోగ్రామ్ చేసి



స్టెంట్లు వేసేందుకు ల్యాబ్‌కు తీసుకెళ్తుండగా, రెండోసారి అకస్మాత్తుగా గుండెపోటు వచ్చింది. వైద్యుల వైఫల్యం లేదు" అని వివరణ ఇచ్చారు.

# శేరిలింగంపల్లిలో 14.85 సెం.మీల వర్షం

### గ్రేటర్‌లో రెండ్రోజులు భారీ వర్షాలకు అవకాశం

బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తన ప్రభావంతో బుధవారం అర్ధరాత్రి నుంచి ఉదయం వరకు గ్రేటర్‌లోని పలు చోట్ల కుండపోత వాన కురిసింది. రాత్రి సమయంలో కురవడంతో జనానికి పెద్దగా ఇబ్బందులు తలెత్తలేదు. కానీ ఉదయం 8 గంటల వరకు వర్షం కురవడంతో తొలి రోజే పాఠశాలలకు వెళ్లిన విద్యార్థులు.. వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ఉదయం సమయంలో పనులకు వెళ్లే వారి కొంత ఇబ్బందులు తప్పలేదు. బుధవారం రాత్రి నుంచి గురువారం ఉదయం 8.30 గంటల వరకు నగరంలోని శేరిలింగంపల్లి, హైదరాబాద్ యూనివర్సిటీ ప్రాంతంలో అత్యధికంగా 14.85 సెం.మీలు, చందానగర్‌లో 11 సెం.మీలు, గచ్చిబౌలిలో 8.13 సెం.మీలు, రాజేంద్రనగర్, హాఫీజ్‌పేటలో 5.0 సెం.మీలు, మియాపూర్‌లో 4.63, చాంద్రాయణగుట్టలో 4.58 సెం.మీల చొప్పున వర్షపాతం నమోదైనట్లు టీజీడీపీఎస్ అధికారులు వెల్లడించారు. అయితే మొన్నటి వరకు అధిక ఉష్ణోగ్రతలతో వేడెక్కిన నగర వాతావరణం రెండు రోజులుగా కురుస్తున్న వానలతో కొంత చల్లబడింది. గురువారం ఉదయం నుంచి రాత్రి



వరకు నగరంలో గరిష్ఠం 32.7, కనిష్ఠం 24.3 డిగ్రీలు, గాలిలో తేమ 64 శాతంగా నమోదైనట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. ఇదిలా ఉండగా, రుతుపవనాలు చురుకుగా కదలడం, బంగాళాఖాతంలో ఏర్పడిన ఆవర్తన ప్రభావంతో రాగల రెండు రోజులు గ్రేటర్‌లోని పలు చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు, మరికొన్ని చోట్ల మోస్తరు నుంచి భారీ వానలు కురిసే అవకాశాలున్నట్లు అధికారులు వెల్లడించారు.

# ఘనంగా నాగం సుధాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**నూతనకల్ (క్రైమ్ మిర్రర్)** కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. సుధాకర్ రెడ్డి నివాసం నుండి మండల కేంద్రంలో కార్యకర్తలు భారీ ర్యాలీని నిర్వహిస్తూ బాణాసంచా కాలుస్తూ, డీజే పాటలకు నృత్యాలు చేస్తూ జై ఎన్ఎస్ఆర్, జై కాంగ్రెస్ నినాదాలతో హోరెత్తించారు. అనంతరం మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో గజమాలతో సన్మానించి కేక్ కట్ చేశారు. మండలంలోని ఆయా గ్రామాల నుండి తరలివచ్చిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తమ అభిమాన నాయకుడికి శాలువాలతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి ఒక్కొక్కరుగా జన్మదిన శుభాకాంక్షలు తెలపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శులు కళ్లెం కృష్ణారెడ్డి,గుగులోతు కృష్ణా నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు అంజయ్య,మండల ప్రధాన కార్యదర్శి బంటు బద్రి,తొనుకునూరి సైదులు గౌడ్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు మూడు శంకర్ నాయక్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్, జటంగి గణేష్, క్రాంతి, కొరివి గంగయ్య తదితరులు పాల్గొన్నారు.





# కార్మికుల భద్రత నైపుణ్యాలకు నమస్తే స్కీం

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్)** కమీషనర్ మరియు డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆదేశముల మేరకు 100 రోజుల ప్రణాళికలో భాగంగా బుధవారం నాడు బడంగ్ పేట్ మున్సిపల్ కమీషనర్ పి. సరస్వతి అధ్వర్యంలో 11వ రోజు కార్యక్రమంలో భాగంగ నవజీవన ఆర్గనైజేషన్ వారు సమావేశం ఏర్పాటు చేసిన నమస్తే స్కిమ్ కార్యక్రమంలో పాల్గొన్న సిడిఎంఎ జాయింట్ డైరెక్టర్ బి. సంధ్య మాట్లడాతూ వ్యర్థాలను సేకరించేవారికి ప్రభుత్వం ద్వారా వచ్చిన స్కీమ్ ను భద్రత మరియు నైపుణ్యాలు, సామాజిక రక్షణకు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని, అలాగే ఈ స్క్రీము ప్రతి ఒక్కరికి ఉచితంగా అందుబాటులో ఉంటుందని వారి వారి కుటుంబసభ్యులకు ఉపయోగపడుతుంది మరియు పారిశుధ్య కార్మికులకు ఆయుశ్మాన్ భారత్ కార్డులను జాయింట్ డైరక్టర్ చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది. అనంతరం జాయింట్ డైరక్టర్ అనిమల్ బర్త్ సెంటర్ ను సందర్శించి అక్కడ ఉన్న సిబ్బంది తో మాట్లాడతూ సలహాలు సూచనలు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఏఎంసి శ్యామ్ సుందర్, డి ఈ వెంకన్న, రెవెన్యూ ఆఫీసర్ వెణుగోపాల్ రెడ్డి, కార్యాలయ మేనేజర్ నాగేశ్వరరావు, శానిటరీ ఇన్స్పెక్టర్ వంకాయల యాదగిరి, మెప్మా శంకర్, ఈఈ మౌనిక, వార్డు ఆఫీసర్లు, సానిటేషన్ సిబ్బంది, ఆర్పి లు, ఎస్హెచ్జి మహిళలు పోల్గోన్నారు.

## ఈ నెల 14న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి

**-జిల్లా ప్రధాన న్యాయమూర్తి న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ రాజగోపాల్**

**-జిల్లా కోర్టు న్యాయ సేవా సదన్ లో జాతీయ లోక్ అదాలత్ నిర్వహణ**



**ఖమ్మం(క్రైమ్ మిర్రర్) :** ఈ నెల 14 న జిల్లా కోర్ట్ లోని న్యాయ సేవా సదన్ లో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి రాజగోపాల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.రాజీ మార్గమే రాజ మార్గమని రాజీ పడదగ్గ కేసులలో రాజీపడి సత్వర న్యాయం పొందాలని లోక్ అదాలత్ లను కక్షిదారులు సద్వినియోగం చేసుకొని త్వరితగతిన కేసులను పరిష్కరించుకోవాలని ఆ ప్రకటనలో న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పేర్కొన్నారు.

# ఉచిత లెర్నింగ్ లైసెన్స్ లు పంపిణీ చేసిన టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** కల్వకుర్తి పట్టణంలోని ఐక్యత ఫౌండేషన్ కార్యాలయంలో ఉచిత లెర్నింగ్ లైసెన్స్ లను ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పంపిణీ చేశారు. గత సంవత్సరంలో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళా నిర్వహించారు. అప్పుడు లైసెన్స్ కొరకై దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు నెల రోజులుగా కల్వకుర్తి మండలంలోని గ్రామాలవారిగా లెర్నింగ్ లైసెన్స్ అందించే ప్రక్రియలో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో, లెర్నింగ్ లైసెన్స్ పొందిన అభ్యర్థులకు గురువారం లెర్నింగ్ లైసెన్స్ లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత సంవత్సరంలో ఐక్యత ఫౌండేషన్ ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకున్న వారికి కొన్ని అనివార్య కారణాల ఆలస్యం కావడం జరిగిందని, దరఖాస్తు పెట్టుకొని లెర్నింగ్ లైసెన్స్ ఎగ్జామినేషన్ పూర్తి చేసుకున్న వాళ్లందరికీ ఉచితంగా లెర్నింగ్ లైసెన్స్ అందిస్తున్నామని, కల్వకుర్తి మండలంలో దాదాపు 90 మందికి పైగా లెర్నింగ్ పత్రాలు అందజేశామని తెలిపారు. మండలాల వారిగా ఈ ప్రక్రియ కొనసాగుతుందని నియోజకవర్గం మొత్తంగా దరఖాస్తు చేసుకున్న అందరికి అందించే ప్రయత్నం చేస్తున్నామని తెలియజేశారు.



లెర్నింగ్ లైసెన్స్ పొందిన అభ్యర్థులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బీసా బాలరాజ్, వివిధ గ్రామాల సీనియర్ నాయకులు ప్రతాప్ రెడ్డి, నంబి ఇస్తారీ, విజేందర్ రెడ్డి, మధు, పరమేష్, వినోద్ రెడ్డి, తిరుపతి రెడ్డి, ఎముక రవి, ఐలెన్, మహేందర్, యువజన నాయకులు శివప్రసాద్, పర్వపాకుల రమేష్, మాలిక్, ఫౌండేషన్ సభ్యులు గణేష్, శ్రీపతి, శేఖర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

**పి డి ఎస్ యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంతోష్**

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** గురువారం నుంచి పాఠశాలలు పునప్రారంభమైన సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ గురువారం మండల విద్యాధికారి శంకర్ నాయక్ కు పిడిఎస్ యు విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంతోష్ మాట్లాడుతూ.. ప్రభుత్వ స్కూళ్లలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రవేట్ స్కూల్ల పైన చర్యలు తీసుకోవాలని అన్నారు. అదేవిధంగా ఫీజు నియంత్రణ చట్టం తీసుకురావాలని, విద్య హక్కు చట్టాన్ని పగడ్బందీగా అమలు చేయాలని వినతి




పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు నాయకులు నితిన్, మల్లేష్, సాయి విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో...



**జూలై 4 నుంచి 14 వరకు మెగా ఉచిత కంటి వైద్య శిబిరం**

**పోస్టర్లు ఆవిష్కరించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ రాఘవేందర్ రెడ్డి**

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో జూలై 4 నుంచి జూలై 14 వరకు కల్వకుర్తి పట్టణంలోని సికెఆర్ ఫంక్షన్ హాల్ లో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేంద్ర రెడ్డి తెలిపారు. ఉచిత కంటి వైద్య శిబిరానికి సంబంధించిన పోస్టర్లు గురువారం ఆయన కల్వకుర్తి పట్టణంలోని ఐక్యత ఫౌండేషన్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కల్వకుర్తి నియోజకవర్గ పరిసర ప్రాంత ప్రజలు కోసం ప్రముఖ కంటి వైద్య నిపుణులు శంకర నేత్రాలయ వారిచే ఉచిత కట్టి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కంటి వైద్య శిబిరంలో ఉచిత కంటి పరీక్షలతో పాటు, కంటి శుక్లాలకు సంబంధించిన సర్జరీలు కూడా చేస్తారని చెప్పారు. ఈ అవకాశాన్ని కల్వకుర్తి నియోజకవర్గ పరిధిలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బీసా బాలరాజ్, వివిధ గ్రామాల నాయకులు ప్రతాప్ రెడ్డి, నంబి ఇస్తారీ, విజేందర్ రెడ్డి, మధు, పరమేష్, వినోద్ రెడ్డి, తిరుపతి రెడ్డి, ఎముకరవి, ఐలెన్, మహేందర్, యువజన నాయకులు శివప్రసాద్, పర్వపాకుల రమేష్, మాలిక్, ఫౌండేషన్ సభ్యులు గణేష్, శ్రీపతి, శేఖర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నేడు కల్వకుర్తిలో రెవెన్యూ సదస్సు

**తాసిల్దార్ ఇబ్రహీం**



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** కల్వకుర్తి పట్టణంలోని రైతు వేదికలో శుక్రవారం రెవెన్యూ సదస్సు నిర్వహిస్తున్నట్లు కల్వకుర్తి తహసిల్దార్ ఇబ్రహీం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కల్వకుర్తి గ్రామ రెవెన్యూ పరిధిలోని భూముల సమస్యలు ఏమైనా ఉంటే రైతులు రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన సూచించారు. ఇట్టి సదవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ కోరారు.

# భూ సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

**ఎఎంసి చైర్మన్ బుర్ర రాములు గౌడ్**

**క్రైమ్ మిర్రర్ పెగడపల్లి :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఎస్ సి, ఎస్ టీ మైనారిటీ సోషల్ వెల్ఫేర్ మంత్రివర్యులు లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు గురువారం రోజు నామా పూర్, సుద్దపల్లి గ్రామాలలో నడుస్తున్న భూభారతి కార్యక్రమాన్ని ఎ ఎం సి చైర్మన్ రాములు గౌడ్ తహసీల్దార్ రవీందర్, డిప్యూటీ తహసీల్దార్ లాస్యశ్రీ తో కలిసి పరిశీలించారు. అనంతరం రాములు గౌడ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం ధరణి పేరు తో 18వ కాలంలో ఉన్న అనుభవదారుల కాలం తొలగించి పెత్తందారులకు కొమ్ముకాచి నిజమైన రైతులకు అన్యాయం చేశారని అట్టి ధరణి పోర్టల్ లో పూర్తిగా సమస్య ఉండడం వల్లనే ధరణి ని తొలగించి రైతుల సమస్యలు తీర్చడానికి రేవంత్ రెడ్డి సర్కార్ భూభారతి చట్టం తీసుకొచ్చారని అదేవిధంగా పూర్తి సమస్యలు పరిష్కరించడానికి గ్రామ గ్రామాన గ్రామ పరిపాలన అధికారులను నియమించిందని దరఖాస్తులు స్వీకరించి రైతులకు మేలు చేయడమే ప్రభుత్వ ధ్యేయమని వివరించారు. గతంలో ఉన్న టిఆర్ఎస్ టిఆర్ఎస్ కెసిఆర్ ప్రభుత్వం వీఆర్వోలను తొలగించి రైతుల సమస్యలు మరింత పెంచిన టిఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పారనిఅన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ లు శ్రీనివాస్, జమున, సీనియర్ అసిస్టెంట్ ఆంజనేయులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, పవన్ రెడ్డి, భరత్ రెడ్డి, విక్రమ్ రెడ్డి, అక్కనపల్లి నాంపల్లి, కొల్లూరి రమేష్, శ్రీరామ్ అంజయ్య, సింగసాని స్వామి, నలువాల నరసమ్మ, బలుసు మురళి, పలువురు నాయకులు పాల్గొన్నారు.



# ఆదర్శ పాఠశాల టాపర్ జునైరా మహుష్ కు సన్మానం




**సంస్థాన్ నారాయణపూర్, జూన్ 12(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండలంలోని ఆదర్శ పాఠశాల పదో తరగతి పరీక్ష ఫలితాల్లో జునైరా మహుష్ విద్యార్థిని 544 మార్కులు సాధించి స్కూలు టపర్ గా నిలిచిన సందర్భంగా బడుగు రామస్వామి కమలమ్మ ఫౌండేషన్ , పాలకూర్ల శివయ్య గౌడ్ స్మారక ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థినికి పాలకూర్ల మురళి శాలువతో ఘనంగా సన్మానం చేసి , పై చదువుల కోసం ఆర్థిక సహాయం జ్ఞాన దీప్తి పురస్కారం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థిని , విద్యార్థులకు మీ కంటూ ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలని సమాజంలో మంచి పేరు సంపాదించాలని ఐఏఎస్ , ఐపీఎస్ కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో దబ్బటి శేఖర్ , ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ దీపా జోషి , ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# అమెరికా ప్రముఖ యూనివర్సిటీ నుండి పట్టా పొందిన మంచిర్యాల జిల్లా వాసి

**పెద్దపల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ న్యూస్:** నాయి బ్రాహ్మణ కుటుంబానికి చెందిన కస్తులపూరి సాగర్ వరలక్ష్మి దంపతుల కుమారుడు నిఖిల్ ప్రైమరీ విద్యాభ్యాసం బెల్లంపల్లిలో , ఇంటర్ వరంగల్ ఎస్ఆర్ కాలేజీలో , సివిల్ ఇంజనీరింగ్ హైదరాబాద్ లోని మల్లారెడ్డి కాలేజ్ లో ముగించుకొని, తదుపరి విద్యాభ్యాసం కొరకు అమెరికా విల్మింగ్టన్ విశ్వవిద్యాలయంల న్యూయార్క్ లో పూర్తి చేశాడు. విశ్వవిద్యాలయ పరిపాలన, అధ్యాపకులు మరియు సిబ్బంది మాట్లాడుతూ మీ విద్యా ప్రయాణం ముగింపు సందర్భంగా హృదయపూర్వక అభినందనలు తెలియచేశారు . మీ కృషి మరియు అంకితభావం మిమ్మల్ని ఈ స్థాయికి తీసుకువచ్చాయి మరియు మీ విజయాన్ని మాతో జరుపుకోవడం సంతోషంగా ఉంది అని అన్నారు. అలాగే కాలేజ్ ఆఫ్ టెక్నాలజీ 54వ వార్షిక ప్రారంభ ఎక్సర్సైజెస్ జూన్ 2, 2025 సోమవారం, 815 జస్టిసన్ స్ట్రీట్, విల్మింగ్టన్, డెలావేర్‌లోని రివర్‌ఫ్రంట్‌లోని చేజ్ సెంటర్‌లో ఈవెంట్ రూమ్ లో ఘనంగా జరిగాయి. అలాగే ఇక్కడ విద్య పట్టా ఇచ్చి సత్కరించారు. తెలంగాణలో ఎక్కడో మంచిర్యాల జిల్లా, జన్నారం మండలం రేయిండ్లగూడ అయినా మారుమూల ప్రాంతం నుంచి వచ్చి అగ్రరా



# బస్సు డ్రైవర్లు రహదారులపై ఉన్న భద్రత సూచనలు పాటించాలి

మోటర్ వాహన తనిఖీ అధికారి షేక్ జిలాని






**కోదాడ జూన్ 12 ( క్రైమ్ మిర్రర్ ):**కోదాడ :స్కూల్ బస్సు డ్రైవర్లు బస్సు నడిపేటప్పుడు రహదారులపై ఉన్న భద్రతా సూచనలను తప్పకుండా పాటించాలి. మోటార్ వాహన తనిఖీ అధికారి షేక్ జిలాని సూచించారు. పాఠశాల బస్సు డ్రైవర్లతో నిర్వహించిన సమావేశం మరియు అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. విద్యార్థులతో వెళ్లే వాహనాలలో సహాయకులను ఏర్పాటు చేసుకోవాలన్నారు. కోదాడ పరిధిలో 220 కి పైగా స్కూలు మరియు కాలేజీ బస్సులు ఉన్నాయి. అందులో ఇప్పటి వరకి 95% వాహన సామర్థ్య పరీక్షలు చేయించినారు, మిగిలిన బస్సులు కూడా తొందరగా వాహన సామర్థ్య పరీక్షలు చేయించగలరు. స్కూలు బస్సు డ్రైవర్లు నిబంధనలు కచ్చితంగా పాటించాలి. స్కూల్ యాజమాన్యాలు నైపుణ్యం గల డ్రైవర్లను నియమించాలి. పిల్లలను బస్సు ఎక్కించేటప్పుడు మరియు దించేటప్పుడు నిర్దేశించిన ప్రదేశాల్లో మాత్రమే బస్సులను ఆపాలి. డ్రైవర్లు ఓవర్ టేకింగ్ చేయకూడదు పిల్లలను గమ్య స్థానాలకు జాగ్రత్తగా చేరవేయాలి. బస్సు డ్రైవర్లు మద్యం సేవించి మరియు సెల్ఫోన్లు ఉపయోగించినట్లు మా దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకోబడును. బస్సుల్లో ఫస్ట్ ఎయిడ్ కిట్ మరియు ఫైర్ సిలిండర్లు తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలి. మరియు బస్సులో సీటు కెపాసిటీకి మించి స్కూల్ పిల్లలను ఎక్కించరాదు, ఎక్కించిన యెడల కఠిన చర్యలు తీసుకోబడును అన్నారు ఈ కార్యక్రమంలో షేక్ జిలాని మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# జూలై 7న గ్రామ గ్రామాన ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ జెండా పండుగ ఘనంగా నిర్వహించాలి




**చౌటుప్పల్, జూన్ 12(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రం వ్యవసాయ మార్కెట్ లో చౌటుప్పల్ మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ అధ్యక్షత నిర్వహించగా ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి యాదాద్రి భువనగిరి జిల్లా ఇంచార్జ్ బిర్రు మహేందర్ మాదిగ హాజరై మాట్లాడుతూ జులై 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి ఘనంగా నిర్వహించాలంటే మాదిగ పల్లెలో సంస్థాగత నిర్మాణం జరగాలి సంస్థగత నిర్మాణం జరగాలంటే నాయకులు గ్రామాలలో గ్రామ కమిటీలు వేసి మాదిగ ప్రజలను చైతన్య పరచి గ్రామాల్లో నూతన కమిటీల ద్వారా నూతన జండా గద్దె నిర్మాణం చేపట్టి ఎమ్మార్పీఎస్ జెండా పండుగను ఘనంగా నిర్వహించాలి. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల శాఖ అధ్యక్షులు బొడ్డు శ్రావణ మాదిగ, మాజీ సర్పంచ్ అల్మాసీ పేట కిష్టయ్య,మాదిగ జర్నలిజం ఫోరం జిల్లా అధ్యక్షులు ఉదరి శ్యామ్ మాదిగ,ఆరుట్ల లింగస్వామి మాదిగ, ఎర్ర గౌతమ్ మాదిగ,చింతల సాయిలు మాదిగ,ఉదరి నరసింహా మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# అంగని వాడి కేంద్రమే విద్యార్థుల బడి బాటకు పునాదులు..!

ఐ సి డి, ఎస్, సూపర్వైసర్ జ్యోత్స్న..





**క్రైమ్ మిర్రర్ కొందుర్గు:-** అంగని వాడి కేంద్రమే విద్యార్థుల బడి బాటకు పునాదులు అని ఐ సి డి, ఎస్, సూపర్వైసర్ జ్యోత్స్నఅన్నారు అమ్మ ఒడి అంగని వాడి బడి కార్యక్రమం లో భాగంగా కొందుర్గు మండలం మహాదేవ్ పూర్ గ్రామం అంగని వాడి కేంద్రం లో అంగని వాడి బడి బాట కార్యక్రమం నిర్వహించారు అందులో భాగంగా తల్లులకు పోషక విలువలు గల ఆహారం గురించి మరియు ఇంటి పరిసరాలల్లో పెంచుకునే కూరగాయల గురించి వాటి పోషక విలువల గురించి తల్లీలకు వివరించారు అనంతరం ఈ కార్యక్రమానికి విచ్చేసిన సూపర్వైసర్ జోత్స్నా గ్రామంలో అవగాహన కలిపిస్తూ అంగని వాడి బడి బాటలో భాగంగా మూడు సంవత్సరాలు గల చిన్నారులను అంగని వాడి కేంద్రానికి పంపి అక్కడ పోషక విలువలు గల ఆహారాన్ని అందించడం జరుగుతుంది అని అంగని వాడి కేంద్రానికి పంపడం వలన చిన్నారులు మంచి మేధస్సును పొందడం ఆటపాటలు నేర్చుకోవడం జరుగుతుంది అని గ్రమంలో ని తల్లిదండ్రులకు వివరించారు, ఈ కార్యక్రమం లో ఐ సి డి ఎస్ సూపర్వైసర్ జ్యోత్స్న,అంగని వాడి టీచర్ పార్వతమ్మ ఆయా ఆయా అనిత అంగని వాడి విద్యార్థులు తల్లులు పాల్గొన్నారు.



## పునః ప్రారంభమైన పాఠశాలలు

**గుండాల క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా: వేసవి సెలవుల అనంతరం జూన్ 12 న బదులు ప్రారంభం సందర్భంగా గత సంవత్సరంలో మూతపడిన ఎంపీపీ ఎస్ నూనెగూడెం పాఠశాల తిరిగి ప్రారంభించడం అభినందనీయం అని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుండాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు గంధం చంద్రకళ ఆనందం వ్యక్తం చేశారు. ఎంపీపీ ఎస్ నూనెగూడెం పాఠశాలలో హెడ్మాస్టర్ పాము స్రవంతి అధ్యక్షతన ఏర్పాటు చేసిన పేరెంట్ మీటింగ్ లో మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలో హంగు ఆర్భాటం,బట్టి చదువులు తప్ప ఏమీ ఉండదని తెలుసుకొని ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించినందుకు తల్లిదండ్రులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల సిఆర్పి దేవన బోయిన లింగయ్య, ఉపాధ్యాయురాలు, ఉషా కిరణ్, గ్రామ పెద్దలు మద్దెపురం రాజు, మచ్చ వివాకర్, బండి కృష్ణవేణి, మత్స్యగిరి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జగద్గిరిగుట్ట సీఐ నరసింహ జన్మదిన వేడుకలు

- శుభాకాంక్షలు తెలియజేసిన సాయి నగర్ వేస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు




**కూకట్ పల్లి, జూన్ 12 (క్రైమ్ మిర్రర్) :** జగద్గిరి గుట్ట పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహ జన్మదినం సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని సాయి నగర్ వేస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఇన్స్పెక్టర్ నరసింహ కు శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ మరెన్నో ఉత్తమ పదవులను అధిరోహించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో సాయి నగర్ వేస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అడ్వైజర్ శివరాజ్ గౌడ్, రఘు, శ్రీధర్, సంతోష్, ఉమేష్, ప్రవీణ్, నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో పండగ వాతావరణం

- పునః ప్రారంభమైన పాఠశాలలు
- పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తులను పంపిణీ చేసిన ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు
- తొలి రోజు 100% ఉపాధ్యాయుల హాజరు
- 40% హాజరైన విద్యార్థులు
- డీఈఓ రమేష్ కుమార్



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు కృతనిశ్చయంతో పని చేయాలని, విద్యార్థులంతా బాగా చదువుకుని భవిష్యత్‌లో ఉన్నతంగా రాణించాలని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్ ఆకాంక్షించారు.ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా గురువారం పాఠశాలల పునః ప్రారంభ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా ఘనంగా పండగ వాతావరణంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు నిర్వహించారని, విద్యార్థులను పాఠశాలల్లోకి పూలతో స్వాగతం పలికి ఆహ్వానించారని డిఇఓ తెలిపారు. నాగర్ కర్నూలు జిల్లా వ్యాప్తంగా ఉన్న 560 ప్రాథమిక పాఠశాలలు,125 ప్రాథమికోన్నత పాఠశాలలు,130 ఉన్నత పాఠశాలలు, 20 కేజీబీవీలు, రెండు మోడల్స్ స్కూల్, ఒక అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాల, వివిధ గురుకుల పాఠశాలలు పునః ప్రారంభమయ్యాయని తెలిపారు. తొలి రోజు 100% ఉపాధ్యాయుల హాజరు శాతం నమోదయిందని, 40 శాతం విద్యార్థులు తొలిరోజు పాఠశాలలకు హాజరయ్యారని డీఈవో రమేష్ కుమార్ తెలిపారు.

# మానవత్వాన్ని చాటుకున్న చిన్ననాటి స్నేహితులు

- బాధిత కుటుంబానికి రూ.20,000 ఆర్థిక సాయం అందజేత
- అనారోగ్యంతో చనిపోయిన స్నేహితుని కుటుంబాన్ని పరామర్శించి, అండగా నిలిచిన స్నేహితులు



**కుత్బుల్లాపూర్, జూన్ 12 (క్రైమ్ మిర్రర్):** అనారోగ్యంతో చనిపోయిన చిన్ననాటి స్నేహితుని కుటుంబాన్ని పరామర్శించి వారికి ఆర్థిక సహాయాన్ని అందించడం అభినందనీయం. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం అంక్షపూర్ గ్రామానికి చెందిన తాళ్లపల్లి భూమయ్య గౌడ్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. భార్య పిల్లలు ఒంటరి కావడంతో వారిని ఆదుకునేందుకు భూమయ్య చిన్ననాటి స్నేహితులు రూ. 20,000 వేల ఆర్థికంగా సాయం చేసేందుకు ముందుకు వచ్చారు. నంగునూరు మండలం నర్మెట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివిన 1995బి1996 బ్యాచ్ కు చెందిన చిన్ననాటి తోటి స్నేహితులు బుధవారం 20000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని భూమయ్య కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. భవిష్యత్తులో కూడా అండగా ఉంటామని వారు భరోసాను కల్పించడంతోపాటు బాధిత కుటుంబానికి ఎంతో మనోధైర్యాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చిన్ననాటి స్నేహితులు నాగరాజు, సంతోష్, మంజుల, శ్రీశైలం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత యూనిఫామ్లు, పుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేసిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

**కూకట్ పల్లి, జూన్ 12 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని శంషిగూడ ప్రభుత్వ పాఠశాలలో తెలంగాణ ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు ఉచితంగా అందిస్తున్న యూనిఫామ్లు, పాఠ్య పుస్తకాలను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ వారి చేతులమీదుగా పిల్లలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు పునఃప్రారంభం అయిన మొదటిరోజునే తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు ఉచితంగా యూనిఫామ్లు, టెక్స్ట్ బుక్స్, నోట్ బుక్స్ అందించడం ఆనందించదగ్గ విషయం అని అన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అందిస్తున్న ఈ ఉచిత పుస్తకాలు, యూనిఫామ్లు పంపిణీ ద్వారా విద్యార్థుల తల్లిదండ్రుల ఆర్థిక భారాన్ని తగ్గించడమే కాకుండా ప్రభుత్వ పాఠశాల విద్యను మరింత సమర్థవంతంగా అందరికీ అందుబాటులోకి తీసుకువస్తుందని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, పోశెట్టిగౌడ్, అంజయ్య యాదవ్, జి.గోపాల్, సత్యనారాయణ, సుధాకర్, లక్ష్మీ, పాఠశాల సిబ్బంది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. నరసింహులు, ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు సుందర్ రావు, ఏ ఏ పి సి చైర్మన్ లక్ష్మీ, ఉపాధ్యాయుల బృందం తదితరులు పాల్గొన్నారు.



# నిధులు మంజూరైన జాప్యం ఎందుకు వహిస్తున్నారు

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు





**కూకట్ పల్లి, జూన్ 12 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గంలో అభివృద్ధి పనుల కొరకు నిధులు మంజూరైన పనులలో మాత్రం జాప్యం ఎందుకు వహిస్తున్నారని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. గురువారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఫతేనగర్ డివిజన్లోని వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ తో కలసి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా భరత్ నగర్ నాళా పనులు పరిశీలించి కాలనీవాసుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నాలా పనుల్లో జాప్యం లేకుండా ఇక్కడ కాలనీవాసులు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉన్న స్థలంలోనే నాలా విస్తరణ పనులు చేపట్టాలని అవసరమైతే కుడి పక్కన ఉన్న స్థలాన్ని సేకరించి పనులు చేపట్టాలి కానీ ప్రజల్ని ఇబ్బంది పెట్టవద్దని అధికారులకు గట్టి సూచన చేశారు. పనులు కూడా త్వరగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం ఫతేనగర్ లోని ప్రధాన సమస్య అయిన ఫ్లై ఓవర్ వద్ద పాదయాత్ర నిర్వహిస్తూ స్థానికంగా ఉన్న ప్రజలను సమస్యలు అడుగుతూ ముందుకు సాగారు. అలాగే నిరుపేదలు ఎక్కువగా ఉండటం కారణంగా వారికి టీ.డి.ఆర్ కాకుండా మార్కెట్ వ్యాల్యూకు అధికంగా నష్టపరిహారం అందించాలని కోరారు. ఆనాడు బాలానగర్ ఫ్లైఓవర్ నిర్మాణంలో ఈ విధంగానే చేసామని గుర్తు చేశారు. అనంతరం ఫతేనగర్ వార్డ్ ఆఫీసు నందు అన్ని విభాగాల అధికారులు అసోసియేషన్ సభ్యులతో ఏర్పరచిన సమావేశంలో పాల్గొని వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిధులు మంజూరైన కూడా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న నిర్లక్ష్య ధోరణి తో ఫతేనగర్ ఫ్లైఓవర్ పనులు ముందుకు సాగడం లేదని ప్రజలకు ఉపయోగపడే పనులు చేయడానికి ఎందుకు జాప్యం చేస్తున్నారో అర్థం కావడం లేదని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బాలనగర్ ఫ్లైఓవర్ ను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చామని, అలాగే ముస్లిం, హిందూ స్మశానవాటికలు పనులు పెండింగ్లో ఉన్నవి పూర్తి చేయాలని, ఎక్కడెక్కడ నాళాలు, రోడ్లు మరమ్మత్తులు ఉన్నాయో త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఫతేనగర్ లో నిర్మించిన ఎస్ టి పి ప్లాంట్ ద్వారా నాళాలో మురికి నీరు పారకుండా మూసీ నదిలోకి మంచినీరు పోతుందని, ఎస్టిపి ప్లాంట్లు కూకట్ పల్లి నియోజకవర్గంలో ఇప్పటికే దాదాపు మూడు పూర్తి కావచ్చాయని, ఆనాడు అప్పటి మంత్రిగా ఉన్న కేటీఆర్ చొరవతో ఈ పనులు పూర్తి చేసుకోగలిగామని, ఇలా ప్రజలకు ఉపయోగపడే మౌలిక సదుపాయాలకు ఎక్కడ ఇబ్బంది లేకుండా బిఆర్ఎస్ ప్రభుత్వం నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ముందుకు సాగేవారని, నేడు నిధులు మంజూరైన అభివృద్ధికి ఆమడ దూరంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తోందని అన్నారు. ఫతేనగర్ ఫ్లైఓవర్ పనులు జాప్యం చేస్తే ప్రజలకండగా నిలబడడానికి ధర్నా చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్, అన్ని విభాగాల అధికారులు బి ఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# ఫ్యాబ్రికేషన్ కార్మికులకు రావలసిన వేతనం ఇప్పించిన

- శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి సింగ్



**కుత్బుల్లాపూర్, జూన్ 12 (క్రైమ్ మిర్రర్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని దూలపల్లి ఇండస్ట్రీ ఏరియాలో "ఫ్యాబ్రికేషన్ వర్క్ షాప్" లో ఓనర్ కిషోర్ దగ్గర అమరేందర్ కుమార్, డీజే, మంతోష్, ముగ్గురు కార్మికులు ఫ్యాబ్రికేషన్ వర్క్ షాప్ లో గత కొన్ని సంవత్సరల నుంచి ఫ్యాబ్రికేషన్ ఓనర్ కిషోర్ దగ్గర చేసేవారు. కొన్ని అనివార్య కారణాలవల్ల వేతనం ఇవ్వకుండా నిర్లక్ష్యం వహిస్తూ ఫ్యాబ్రికేషన్ వర్క్ మానేయడం జరిగింది. మొత్తం ముగ్గురికి కలిపి రావాల్సిన వేతనం 70,000/- వేల రూపాయలు ఇవ్వాల్సి ఉండగా పలుమార్లు ఫ్యాబ్రికేషన్ ఓనర్ కిషోర్ ను ఎంత అడిగిన నిర్లక్ష్యం వహిస్తూ పట్టించుకోకపోవడంతో విసుగు చెందిన కార్మికులు అమరేందర్ కుమార్, డీజే, మంతోష్, తమకు తెలిసిన తోటి కార్మికుల ద్వారా మనకు ఎవరైతే న్యాయం చేస్తారో అని తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి గురించి తెలుసుకొని తన కార్యాలయం వద్దకు వచ్చి తమకు జరిగిన అన్యాయం గురించి వివరించారు. వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి హుటాహుటిన ఫ్యాబ్రికేషన్ వర్క్ షాప్ దగ్గరికి వెళ్లి ఓనర్ కిషోర్ తో పలుమార్లు చర్చించి కార్మికులు ముగ్గురికి కలిపి మొత్తం రావాల్సిన వేతనం, 70,000/- వేల రూపాయలు ఇప్పించడం జరిగింది. ఫ్యాబ్రికేషన్ కార్మికులు మాట్లాడుతూ మాకు న్యాయం చేసిన రవి కి ప్రత్యేక ధన్యవాదాలు, తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# కూచిపూడి నృత్యంలో పార్ధవి నాగశ్రీ ఉత్తమ ప్రతిభ

- ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు
- బంగారు తెలంగాణ ఫోక్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఏర్పాటు
- అందరిని ఆకర్షించి ఉత్తమ ప్రతిభ కనపరిచిన రుహానీ కూచిపూడి డాన్స్ అకాడమీ కళాకారిణి



**కూకట్ పల్లి, జూన్ 12 (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ రాష్ట్రంలో కవులు, కళాకారులు, గాయకుల పోరాట పట్టినతోనే తెలంగాణ రాష్ట్ర సాధించామని బంగారు తెలంగాణ ఫోక్ ఆర్ట్స్ అకాడమీ అధ్యక్షులు అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా రవీంద్రభారతిలో సాంస్కృతిక జానపద నృత్య కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కూకట్ పల్లి రుహానీ కూచిపూడి డాన్స్ అకాడమీ వారి కళాకారులు పాల్గొన్నారు. నిజాంపేట్ కి చెందిన పొట్లూరి పార్ధవి నాగాశ్రీ ఉత్తమ ప్రదర్శనాతో అందరిని ఆకట్టుకుంది. కూచిపూడి నృత్యంతో అందరిని ఆకర్షించి ఉత్తమ ప్రతిభ కనపరిచిన పొట్లూరి పార్ధవి నాగశ్రీ కి బంగారు తెలంగాణ అవార్డును బహుకరించి, శాలువాతో సన్మానం చేసి ప్రశంసపత్రాన్ని అందజేశారు. తెలంగాణ ఫోక్ అకాడమీ వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే రవీంద్రభారతిలో ఏర్పాటు చేసినటువంటి బంగారు తెలంగాణ కార్యక్రమానికి హాజరైన అతిథులకు కళాకారులకు, విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు.

# ఘనంగా జగద్గిరిగుట్ట సీఐ నరసింహ జన్మదిన వేడుకలు

- శుభాకాంక్షలు తెలియజేసిన సీనియర్ పాత్రికేయులు




**కుత్బుల్లాపూర్, జూన్ 12 (క్రైమ్ మిర్రర్) :** జగద్గిరి గుట్ట పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. జన్మదినం సందర్భంగా సీనియర్ పాత్రికేయులు కోటగడ్డ శ్రీనివాస్, పంతం వెంకటేశ్వర్లు, కుల్ల రాజు ఇన్స్పెక్టర్ నరసింహ కు శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. పాత్రికేయులు మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో, అష్టశ్వర్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ మరెన్నో ఉత్తమ పదవులు పొందాలని కొనియాడారు.

# కాంగ్రెస్ పార్టీ నిరుపేదలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుంది

- కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్

**కూకట్ పల్లి, జూన్ 12 (క్రైమ్ మిర్రర్) :** కాంగ్రెస్ పార్టీ పేదలకు అండదండగా ఉంటుందని వారి అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరఫున కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలోని ముస్లిం మైనార్టీ సోదరిమణులు సుమారు 200 మందికి కుట్టు మిషన్లు పంపిణీ చేసిన కార్యక్రమానికి బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై లబ్ధిదారులకు కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ తన మీద నమ్మకం ఉంచి తనను తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా నియమించినందుకు కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకులకు, సోనియా గాంధీ, మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, నియోజకవర్గ ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు కి, తన రాజకీయ గురువు తుమ్మల నాగేశ్వరరావు కి ముందుగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఇంతమంది కాంగ్రెస్ పార్టీ అధినాయకలు తన మీద ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిరంతరం ప్రజల్లో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. పార్టీ అధికారంలోకి వచ్చిన గత 18 నెలలుగా రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి అహర్నిశలు పనిచేస్తున్నారని ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలతోపాటు, పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. ఇందులో ప్రధానమైనది సన్న బియ్యం పంపిణీ కార్యక్రమ%శీ% అనీ మూడు నెలల రేషన్ ను ఒకేసారి ముందుగా ఇవ్వడాన్ని తెలంగాణ ప్రజలందరూ హర్షిస్తున్నారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి, పట్లోళ్ల నాగిరెడ్డి, వేణు, డివిజన్ ప్రెసిడెంట్స్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్స్, మైనారిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# హాలం పట్టి పొలం దున్నగానే రైతు నేస్తం కాలేరు



**బిజెపి జిల్లా అధికార ప్రతినిధి:** మర్రిపెల్లి సత్యమ్

పెగడపెల్లి: రైతులకిచ్చిన హామీలు నెరవేర్చి రైతు సంక్షేమం గురించి ఆలోచించినప్పుడే రైతు నాయకులు అవుతారాని ఏరువాక పౌర్ణమి సందర్బంగా రైతు చేతిలోని హలం తీసుకొని పొలం దున్నినట్లు ఫోటోలకు ఫోజులు ఇవ్వగానే రైతు నాయకులు కాలేరని మంత్రి పొన్నం ప్రభాకర్ ను ఉద్దేశించి బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ విమర్శించారు. పెగడపెల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మర్రిపెల్లి సత్యమ్ మాట్లాడుతూ 2023 సంవత్సరంలో రైతు భరోసా ఏడాదికి ఎకరాకు 15వేలు అని నమ్మించి 12 వేలకు కుదించిన ఇప్పటికి మూడు పంటలకు ఇవ్వలేదని వడ్లకు 500 రూపాయలు బోనస్ అంటూ బోగస్ మాటలు చెప్పి ఇప్పుడు సన్న వడ్లకు మాత్రమే అని సన్నాయి నొక్కులు నొక్కుతు రైతులను మోసం చేసిందని అన్నారు. ఏకకాలంలో రెండు లక్షలు రుణమాఫీ అంటూ ప్రకల్భాలు పలికి రుణమాఫీ చేయకున్నా చేసినట్టు గొప్పులు చెప్పడం విడ్డురంగా ఉందన్నారు.రైతు కూలీలకు ఏడాదికి 12వేల చొప్పున ఇస్తామని కౌలు రైతులకు ఎకరాకు 12 వేలు ఇస్తామని చెప్పి తెలంగాణా రైతాంగానికి తెడ్డు చూపిందని ఎద్దేవాచేశారు.గత రబీ సీజన్లో పండించిన పంటను సకాలంలో కొనకపోవడం సగానికి పైగా రైతులు తాము ఆరుగాలం కష్టపడి పడి పండించిన పంటను మిలర్లకు అమ్ముకొని తీవ్రంగా నష్టపోతే పట్టించుకునే నాయకుడే లేడని అకాల వర్షాలకు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసి ముద్దయి రంగు మారి మొలకలు వచ్చిన కొనుగోలు చేస్తామని చేయకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని అసమయంలో ఆదుకోని మంత్రులు ఇవాళ హలం పట్టి పొలం దున్నగానే రైతు ప్రభుత్వం కాలేదని ఇల్లు అలుకగానే పండుగ కాదన్న విషయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు గుర్తుపెట్టుకోవాలని అన్నారు.

# కేజీబీవీలో సహాయ వంటమనిషికి దరఖాస్తు ఆహ్వానం

**చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్::** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఖాళీగా ఉన్న సహాయ వంట మనిషి పోస్టుకు మహిళా అభ్యర్థి దరఖాస్తు చేసుకోవాలని మండల విద్యాధికారి గురువారావు పత్రికకు ఇచ్చిన ఓ ప్రకటన ద్వారా తెలిపారు. సహాయ వంట మనిషి పోస్టుకు ఈనెల 13 నుండి 16వ తేదీ లోపు దరఖాస్తుదారులు చౌటుప్పల్ పట్టణ కేంద్రం వలిగొండ రోడ్డులోని కేజీబీవీ పాఠశాలలో దరఖాస్తులు అందజేయాలని తెలిపారు. దరఖాస్తుదారులు 18 నుంచి 45 సంవత్సరాల లోపు వయసు కలిగి ఉండి, కనీసం ఏడవ తరగతి విద్యార్హత కలిగి ఉండాలని తెలిపారు.




# హౌసింగ్ బోర్డ్ స్థలాలు అమ్మిన నిధుల్లో కూకట్ పల్లి నియోజకవర్గ అభివృద్ధికి కొంతైనా కేటాయించండి

**కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

**కూకట్ పల్లి, జూన్ 12 (క్రైమ్ మిర్రర్) :** హౌసింగ్ బోర్డ్ లోని స్థలాలు అమ్మడం ద్వారా 142 కోట్ల రూపాయలు వచ్చాయని ఈ నిధుల్లో కనీసం కొంతైనా కూకట్ పల్లి నియోజకవర్గం అభివృద్ధికి కేటాయించాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఏనాడు కూడా ప్రజలకు ఉపయోగపడే విధంగానే ముందుకు వెళ్లాం కానీ ఇలా స్థలాలు అమ్మి సొమ్ము చేసుకోలేదని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచక పాలన ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఏదైనా ఖాళీ స్థలం ఉంటే ప్రజలకు ఉపయోగపడే పార్కులు కానీ కమ్యూనిటీ హాల్స్ లేదా స్మశానవాటికలు, బడులు, గుడులు, చర్చ్, మసీదు, క్రీడా ప్రాంగణాలుగా తీర్చిదిద్దేవారమని కానీ నేడు ప్రజల గురించి ఆలోచన కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని ధ్వజమెత్తారు. అందువలనే ఇలా స్థలాలు అమ్మి సొమ్ము చేసుకోవడం తప్ప ప్రజల గురించి ఆలోచన లేకపోవడాన్ని విచారం వ్యక్తం చేశారు. కనీసం హౌసింగ్ బోర్డ్ ద్వారా వచ్చిన ఈ 142 కోట్ల రూపాయల్లో కొంతైనా ప్రజలకు ఉపయోగపడే విధంగా నియోజకవర్గానికి కేటాయించాలని కోరారు. ఎప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా హైద్రాబాద్ లోఈ విధంగానే స్థలాలు అమ్ముకోవడం సొమ్ము చేసుకోవడం తప్ప మంచి చేయాలని ఆలోచన ఉండదని, ఆనాడు కాంగ్రెస్ మంత్రి కూడా ఈ విధంగానే హౌసింగ్ బోర్డ్స్ స్థలాలమ్మి 3000 కోట్ల రూపాయలు సొమ్ము సేకరించారని బి ఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ స్థలాలన్నీ కాపాడుకుంటూ వచ్చామని మళ్లీ తిరిగి ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమ్మడం మొదలు పెట్టారని తెలిపారు.



# ఎమ్మెల్యే సహకారంతో మంచినీటి బోరు వేయించిన

**మాజీ కౌన్సిలర్ పంగరెక్క స్వామి**

**భువనగిరి, జూన్ 12(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మున్సిపాలిటీలో ఎమ్మెల్యే సహకారంతో బి ఆర్ ఎస్ నేత మాజీ కౌన్సిలర్ పంగ రెక్క స్వామి దాతృత్వాన్ని చాటారు. నెలల తరబడిగా గ్రామస్తులు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను మున్సిపల్ నిధులతో తాగు నీటి బోరు వేయించి పరిష్కరించారు. నీరు పుష్కలంగా పడడంతో గ్రామస్థులు ఇక నీటి సమస్య తీరిందంటూ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. భువనగిరి పట్టణంలో 8 వ వార్డు,20 వ వార్డు,21 వార్డు తాగునీటి సమస్య నెల కొంది. తమ వార్డులో నెలకొన్న తాగునీటి సమస్యను తీర్చారు అంటూ వార్డ్ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో పచ్చళ్ల జగన్, శ్రీలత, కో ఆప్షన్ సభ్యులు ఇట్టబోయిన సబిత గోపాల్, కూర సిద్దు, వార్డు ప్రజలు మున్సిపల్ సిబ్బంది వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ఇద్దరు మహిళలు అదృశ్యం





**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మీర్పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇద్దరు మహిళలు అదృశ్యమైనట్లు కేసు నమోదు అయింది. మీర్పేట్ ఇన్స్పెక్టర్ నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం మీర్పేట్ లోని రాఘవ నగర్ కాలనీ నివసించే నంబూరి పద్మావతి వయసు 59 ఈ నెల 9న ఇంట్లో ఎవరికి చెప్పకుండా బయటికి వెళ్లి తిరిగి ఇంటికి చేరుకోకపోవడంతో అదృశ్యమైన మహిళ కూతురు చీకోటి శ్రీవల్లి ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్నామని అలాగే జిల్లెల్లగూడలో నివాసముండే సప్పిడి కమలమ్మ వయసు 68 ఇంట్లో గొడవ పెట్టుకుని ఇంటి నుంచి వెళ్లిపోయిందని మహిళా భర్త సప్పిడి యాదిరెడ్డి ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని ఆచూకీ నిమిత్తం విచారణ కొనసాగిస్తున్నామని ఇన్స్పెక్టర్ నాగరాజు ఓ ప్రకటనలో తెలిపారు.

# నూతన విద్యార్థులకు పూలతో స్వాగతం

**క్రైమ్ మిర్రర్ పెగడపల్లి :** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతన విద్యార్థులకు పూలతో స్వాగతం పలికి ,మిఠాయిల పంపిణి చేసి విద్యార్థులకు యూనిఫామ్స్, నోటుబుక్స్, పాఠ్యపుస్తకాలు పంపిణి చేయడం జరిగింది. ఇందులో విద్యార్థుల తల్లితండ్రులు, ప్రధానోపాధ్యాయులు లలిత, ఉపాధ్యాయులు లచ్చయ్య, మాధవి, శంకరయ్య, శ్రావణకుమార్,జ్యోతి, లక్ష్మణ్, శ్రీనివాస్, విజయకుమార్, వేణుగోపాల్, పరమేశ్వర్, సంజీవరెడ్డి, శ్రీధర్, మంజూభార్గవి, రమేష్, అనురాధ, హైమ్మద్ పాల్గొన్నారు.



## జోరందుకున్న ప్రగతి నగర్ వన్ సంక్షేమ సంఘం ఎన్నికల ప్రచారం

- ఒక్కసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా అధ్యక్ష అభ్యర్థి మాచర్ల విష్ణు



**కూకట్ పల్లి, జూన్ 12 (క్రైమ్ మిర్రర్) :** శేర్లింగంపల్లి నియోజకవర్గం, కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని ప్రగతి నగర్ వన్ సంక్షేమ సంఘం ఎన్నికలు ప్రచారం జోరందుకున్నాయి. అధ్యక్ష బరిలో మాచర్ల విష్ణు ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా గడపగడపకు తిరుగుతూ ఆవు దూడ గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అనంతరం మాచర్ల విష్ణు మాట్లాడుతూ గతంలో ఉన్న వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్నో అవకతవకలు జరిగాయని ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు కూడా జరగలేదని విమర్శించారు. ఒక్కసారి అవకాశం ఇవ్వండి అన్ని రంగాలలో అభివృద్ధి పరస్థానని కాలనీ ప్రజలకు హామీ ఇచ్చారు. మమ్మల్ని నమ్మి ఓటు వేస్తే మీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రగతినగర్ వన్ అభివృద్ధి కొరకై అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు. ఈనెల 16న జరగనున్న వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలలో ఆవు దూడ గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో మందుల శివకుమార్, శ్రీరాములు వెంకటేష్, రఘుగౌడ్, శంకర్ రావు, శ్రీనివాస్, బాలరాజు, వాణి, బ్రహ్మం, అనిత, తదితరులు పాల్గొన్నారు

## అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం

- చౌడపూర్ మండల స్పెషల్ ఆఫీసర్ ఉమేష్(ఇఇ) కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్లాటీ అశోక్ కుమార్.

**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయిస్తామని చౌడాపూర్ మండల స్పెషల్ ఆఫీసర్ పంచాయతీ రాజ్(ఈఈ) ఉమేష్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్లాటీ అశోక్ కుమార్ అన్నారు. పరిగి నియోజకవర్గ శాసన సభ్యులు డాక్టర్ టి రాంమ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మందిపాల్ గ్రామంలో గురువారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదలకు ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో సొంత ఇంటి కల నెరవేరుతుంది అని అన్నారు. అలాగే మొదటి విడతలో ఇండ్లు రాని వారు ఎవరు కూడా నిరాశ పడకూడదని విడతల వారీగా ప్రతి ఒక్క పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో చౌడపూర్ మండల ఎంపీడీవో సోమలింగం, కుల్కచర్ల పిఏసిఎస్ వైస్ చైర్మన్ నాగరాజు యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సలీమ్. గ్రామ పంచాయతీ కార్యదర్శి కొకటం. శివశంకర్, రాజు, కేశవులు, పుల్లప్ప, సంటి. యాదయ్య, యాదయ్య. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## పోచంపల్లి ఇక్కత్ కు ప్రపంచస్థాయి గుర్తింపు: రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ

- ప్రపంచ ప్రసిద్ధిగాంచిన భూదాన్ పోచంపల్లి సందర్శించడం సంతోషం - గవర్నర్
- చేనేత మగ్గాల పరిశీలన
- చేనేత కళా నైపుణ్యం అద్భుతం అని కితాబు

**భూదాన్ పోచంపల్లి,జూన్ 12 క్రైమ్ మిర్రర్:** పోచంపల్లి ఇక్కత్ కు ప్రపంచ స్థాయి గుర్తింపు ఉందని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ గురువారం భూదాన్ పోచంపల్లి లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయనకు చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రమయ్యర్,భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, కలెక్టర్ హనుమంతరావు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన భూదానోద్యమానికి నాంది పలికినటువంటి వినోబా మందిరిని సందర్శించారు అలాగే చేనేత మగ్గాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పోచంపల్లిలోని రూరల్ టూరిజం పార్కులో నీ చేనేత మ్యూజియాన్ని సందర్శించి చేనేత కళకి మంత్ర ముగ్ధులయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచ ప్రసిద్ధిగాంచిన భూదాన్ పోచంపల్లి సందర్శించడం సంతోషంగా ఉందని ఇక్కడ ఇక్కత్ చీరలు ప్రపంచవ్యాప్తంగా పేరు గాంచయని తను పోచంపల్లి గురించి ఎంతో విన్నానని ప్రత్యక్షంగా చేనేత కలను అనుభవం చెందుతున్నానని అన్నారు. చేనేత కార్మికులకు మార్కెటింగ్ డిజైనింగ్ డ్రైయింగ్ అంశాలలో శిక్షణ అవసరమని పేర్కొన్నారు,ఎన్ ఐ టి,ఐఐటి వంటి సంస్థల సహకారం తీసుకోవాలని సూచించారు. నకిలీ ఇక్కత్ సమస్యను అధిగమించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే చేనేత ఎదుర్కొంటున్నటువంటి మార్కెటింగ్ సమస్యలు శిక్షణలో లోపాలు వంటి అంశాలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి వేగంగా పరిష్కరిస్తే పోచంపల్లి చేనేత ప్రపంచ మార్కెట్లో మరింత బలంగా నిలబడతారని తెలిపారు. ఈ సందర్భంగా నేతన్న రుణాల కింద మంజూరైనటువంటి 2.15 కోట్ల రూపాయల చెక్కులని లబ్ధిదారులకు అందజేశారు. చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్య మాట్లాడుతూ థ్రిప్టు స్కీం రుణమాఫీ నూతన భరోసా వంటి పథకాలతో ప్రభుత్వం చేనేత వర్గానికి తోడ్పాటు కల్పించిందని అన్నారు. కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ చేనేత అభివృద్ధికై రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు. చేనేతను ప్రస్తుతం ఉన్న టెక్నాలజీని ఉపయోగించి మార్కెట్ పరంగా వారిని అగ్ర పదంలో నిలబెట్టాలని గవర్నర్ సూచించారని ఆ విధంగా కూడా చర్యలు చేపడతామని ఆయన అన్నారు. ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర గవర్నర్ భూదాన్ పోచంపల్లి సందర్శించడం సంతోషంగా ఉందని ఇక్కడ ఉన్న నేతన్నలకు ఇది ఎంతో ఉపయోగంగా ఉంటుందని ఇప్పటికే ప్రభుత్వం చేనేతను మరియు వారి కళనీ ప్రపంచానికి పరిచయం చేసే విధంగా కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశ్రీ గజం అంజయ్య,గజం గోవర్ధన్, చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి,తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి,ఎంపీడీవో భాస్కర్ గౌడ్,మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డి,చేనేత నాయకులు తడక వెంకటేశం,తడక రమేష్,భారత లవ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





## ఖమ్మంలో సంతోష్ మారుతి షోరూం ప్రారంభించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**ఖమ్మం( క్రైమ్ మిర్రర్ ప్రతినిధి)** ఆంధ్ర,తెలంగాణ రాష్ట్రాలలో కొన్ని దశాబ్దాలుగా వాహన రంగంలో కస్టమర్లకు విశిష్టమైన సేవలు అందిస్తు వారి ఆదరణ చూరగొంటూ కస్టమర్లకు నాణ్యమైన సేవలు అందించినందుకు గాను మారుతి సుజుకి ఇండియా లిమిటెడ్ వారు ఇచ్చే ప్రతిష్టమైన పురస్కారం రాయల్ ప్లాటినం ప్రతి సంవత్సరం అందుకుంటూ తమ సేవలను ఇంకా మరింత మంది కస్టమర్లకు అందించాలనే ఉద్దేశంతో తమ విస్తరణలో భాగంగా అత్యాధునిక హంగులతో కూడిన నూతన సంతోష్ మారుతి షోరూంను ఖమ్మంలోని రాపర్తి నగర్ బైపాస్ రోడ్ లో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ ఆటోమొబైల్ రంగంలో ఎంతో అనుభవం కలిగినటువంటి సంతోష్ మోటార్స్ వారు ఇప్పుడు మన ఖమ్మం కు విచ్చేయడం ఆనందకరంగా ఉందంటూ చెబుతూ మారుతి సుజుకి వారు భారత దేశ ప్రజల అవసరాలకు తగినట్లుగా తమ వాహన శ్రేణిని అభివృద్ధి చేసుకుంటూ నాణ్యమైన సేవలను అందిస్తున్నారని ప్రత్యక్షంగా పరోక్షంగా ఉద్యోగ కల్పనకు కూడా ఈ షోరూం దోహదపడుతుందని అన్నారు. స్థానిక ప్రజలు సంతోష్ మారుతి వారి సేవలను వినియోగించుకోవాలని కోరారు. సంతోష్ మారుతి ఎండి చుక్కపల్లి శ్రీకాంత్ మాట్లాడుతూ సంతోష్ మారుతి సేవలను ఖమ్మం ప్రజలకు అందించే అవకాశం రావడం చాలా ఆనందంగా ఉందని మారుతి సుజుకి వారు అత్యున్నత పురస్కారమైనటువంటి రాయల్ ప్లాటినంతో సత్కరించి తమ బాధ్యతలను మరింత పెంచిందని ఈ షోరూం ద్వారా అన్ని మారుతి కార్ల విక్రయాలు తో పాటు డ్రైవింగ్ స్కూల్ సర్వీస్ బాడీషాప్ సేవలను నాణ్యతతో అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంతోష్ గ్రూప్ వైస్ ప్రెసిడెంట్ చుక్కపల్లి కృష్ణ ప్రసాద్ సంతోష్ మారుతి సిఈఓ గుంటుపల్లి శ్యాం కుమార్ సర్వీస్ జిఎం సూర్య బ్రాంచ్ మేనేజర్ రామకృష్ణ స్థానిక పుర ప్రముఖులు వినియోగదారులు పాల్గొన్నారు.

